# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 19 ఆగస్టు , 2025 | పేజీలు :08


# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ప్రజా పక్షం/ వేములవాడ:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం రాజన్న ఆలయం శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వేలాదిగా భక్తులు తరలివచ్చి వేకువ జాము నుండి పవిత్రమైన ధర్మగుండంలో పుణ్య స్నానాలను ఆచరించి రాజన్నను దర్శించుకునేందుకు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించుకొని, తలనీలాలను సమర్పించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు.ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎంపి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్:**సామాజిక సమానత్వానికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటిపై పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అల్లునూర్ వంతెన వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూల మాల వేసి నివాళులర్పించారు.

# నిజాంసాగర్ గేట్లు ఎత్తివేసి నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ నుండి వస్తున్న వరదనీటితో ఆదివారం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. దీంతో ప్రాజెక్టు వరదగేట్లను ఎత్తివేసి వరదనీటిని మాంజీరాలోకి అధికారులు వదలుతున్నారు. సోమవారం సాయంత్రం నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న సింగూరు, ఘన్‌పూరు, పోచారం ప్రాజెక్టుల నుండి 1.06 క్యూసెక్కుల వరద ప్రవాహం నిజాంసాగర్‌లోకి వచ్చి చేరుతుండగా సింగూరు, ఘన్‌పూర్, పోచారం ప్రాజెక్టుల నుండి 100600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో పెద్ద ఎత్తున నిజాంసాగర్‌లోకి వస్తుంది. దీంతో ప్రాజెక్టు 15 వరద గేట్లను ఎత్తివేసి 25 వేల క్యూసెక్కుల నీటిని మాంజీరాలోకి వదులుతున్నారు. అదేవిధంగా సింగితం రిజర్వాయర్ అలుగు పొంగిపొర్లుతుండగా జుక్కల్ మండలంలోని కౌలాస్‌నాలా ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి 12627 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో అదే మోతాదులో నీటిని వరద కాలువ ద్వారా విడుదలచేస్తున్నట్లు నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్, ఈఈ సోలోమాన్, ఏఈలు శివకుమార్, సాకేత్, అక్షయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వరద నీటితో అలీసాగర్ రిజర్వాయర్

# రెండు గేట్లు ఎత్తివేత



**ప్రజాపక్షం/ఎడపల్లి:**అలీసాగర్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతమైన నిజాంసాగర్‌లోకి అధికంగా వరద నీరు వచ్చి చేరడంతో ఆ నీటిని అలీసాగర్ జలాశయంలోకి వదులుతున్నారు. అలీసాగర్ రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో అలీసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. దీంతో జలాశయంలోకి నీటి ఇన్ ఫ్లో పెరగడంతో అధికారులు అప్రమత్తమై ఉదయం నాలుగు గంటల సమయంలో అలీసాగర్ జలాశయం ఒక గేటును ఎత్తివేయగా ఇన్‌ఫ్లో మరింత పెరగడంతో రెండు గేటును సైతం ఎత్తారు. 600క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు గోదావరి నదిలోకి వెళ్తుందని ఇరిగేషన్ అధికారులుతెలిపారు.వరద నీటిఇన్‌ఫ్లోఉన్నంతవరకుగేట్లనుఎత్తివేసి ఉంటాయనిఇన్‌ఫ్లోతగ్గిన తరువాత గేట్లను మూసివేస్తామన్నా రు.

# భారీ వర్షంతో కూలిన ఇండ్లు





మెయిన్‌లో....

# ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి :కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి: ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు .పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్య నారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్



534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ము త్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎన్.లక్ష్మి , ఓదెలు, రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

ప్రజా పక్షం/ వేములవాడ రూరల్: ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లయన్ మానువాడ శంకర్ దాతృత్వంలో జెడ్ పి హెచ్ ఎస్ అనుపురం పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్దాస్ విఠల్, లయన్స్ క్లబ్ గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు డిక్షనరీలు సద్వినియోగం చేసుకొని భాషలో సమస్యలను సులభతరం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూక్య బన్నాజీ, క్లబ్ కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ రాములు, ,తదితరులు పాల్గొన్నారు. రు.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ

జిల్లా ఎస్‌పి మహేష్ బి.గితే

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికే ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి



చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.

## అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామం చింతలపెల్లి బతుకమ్మ ఒర్రెకు గత ప్రభుత్వం లో 45లక్షలు నిధులు మంజూరు చేయగా, ఇప్పటివరకు అక్కడ పనులు చేపట్టకపోగా సోమవారం సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా తొలి జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడారు. జగిత్యాల అభివృద్ధి కోసం పని చేస్తున్నా అన్న వారు దీనిపై స్పందన ఏమిటి..? అనంతరం సారంగాపూర్ నుండి బట్టపెల్లి ఎస్సీ కాలనీ రోడ్డు చాలా అద్వాన్నంగా ఉందని వాహనాలు వెళ్లే పరిస్థితి లేదని దాన్ని కూడా వెంటనే మరమ్మత్తులు చేయాలని అన్నారు.ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కొలుముల రమణ, సీనియర్ నాయకులు సాగి సత్యం రావు, బీర్‌పూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నేరేళ్ల సుమన్ గౌడ్, పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన బిసి నాయకులు



ప్రజాపక్షం/గంగాధర:కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలానికి చెందిన తూడి లచ్చన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో బిసి నాయకులు సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం బిసి జేఏసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ చొప్పదండి ప్రజలు అంతా ఏకమై వారి హక్కుల సాధనకై పోరాడుతూ అదే విధంగా బిసి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగోని హరిశంకర్ గౌడ్, బిసి పొలిటికల్ జేఏసీ సమన్వయకర్తలు బందారపు నర్సయ్య గౌడ్, బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్, కొక్కలకొండ మనోజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల మనోహర్, భైరి శ్రీధర్, కోల అజయ్ కుమార్, బీమ హరీష ఆవుదుడ్డి కమలాకర్, కోల మహిపాల్, జె.వేణు, రాసురి రవి తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజేశ్వర స్వామివారి సన్నిధిలో భక్తుల రద్దీ

ప్రజాపక్షం / సారంగాపూర్ :జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలోని శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ఉదయం నుండి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులచే అభిషేకాలు, అన్న పూజలు, కోడెమొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జిల్లా చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దేవస్థానం ఆవరణలో 19 మంగళవారం కాలువలు( ఉట్టి కొట్టే పండుగ) కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సోమవారం నుండి మంగళవారం వరకు ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ ఈవోవి. అనూష అన్నారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, శ్రీనివాస్, సత్యం, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తేలు రాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సాగి సత్యం రావు, నాయకులు నరేష్, రవి, వెంకటేష్, లింగారెడ్డి, వేణు, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది

ప్రజాపక్షం/ఇల్లందకుంట:మార్వాడీలు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉందని బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి పేర్కొన్నారు. మార్వాడీలు ఈ దేశస్తులేనని, వారిని హక్కులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం తెలంగాణకు, దేశానికి మంచిది కాదన్నారు. మార్వాడీలు తెలంగాణ సమాజంలో కలిసిపోయారన్నారు. రాజ్యాంగం వారికి కల్పించిన హక్కుల ప్రకారమే నివసిస్తూ నచ్చిన వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. కొత్తగా మార్వాడీ గో బ్యాక్ అనే నినాదం తెలంగాణసమాజానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా ఉందని, కొంతమంది తమ రాజకీయ స్వార్ధం కోసం ప్రజల మధ్యలో గొడవ లు సృష్టిస్తూ హిందూసమాజాన్నివర్గాలుగాచీల్చి పైశాచికఆనందంపొందాలనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## అభ్యాసన సామర్థ్యాల పెంపునకు బోధనోపకరణాలు దోహదం

ప్రజాపక్షం/ఎడపల్లి:కనీస అభ్యసన సామర్థ్యాలు కోల్పోయిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని విద్యార్థులను ఆకర్షించేలా పాటలు, నృత్యాలు, టీచింగ్, లెర్నింగ్ మెటిరియల్ సహకారంతో బోధించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీ హై స్కూల్ ల సోమవారం మండల స్థాయి బోధనోపకరణంల(టిఎల్ఎం) మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గాలప్ప ఈ కార్యక్రమానికి హాజరై టిఎల్ఎం మేళాను ప్రారంభించి, మేళాను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో 90శాతానికి పైగా నిరుపేద విద్యార్థులే ఉన్నారన్నారు. వీరి తల్లిదండ్రులు విద్యాభ్యాసం అంతంత మాత్రమే ఉంటుందని, పనుల్లో నిమగ్నమై పిల్లల చదువులను పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. ఈ నేపథ్యంలో కనీస సామర్థ్యాలు పెంచేందుకు టీచింగ్,లెర్నింగ్ మెటిరియల్(టిఎల్ఎం) మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. టిఎల్ఎం మేళా అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి, ఎఆర్‌పి క్యాంప్, జాన్కంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరహరి, సురేందర్, జోన్స్, పిఆర్టియూ నాయకులు గోవర్ధన్,శ్రీనివాస రావు, బాలేష్, జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 వేల విలువైన మైక్రోస్కోప్ విరాళం

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కీ.శే. కుర్మాచలం ఆంజనేయులు జ్ఞాపకార్ధం ఆయన మనువడు కుర్మాచలం మనోజ్ ప్రభాకర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాల రుక్మాపూర్ విధ్యార్థుల సౌకర్యార్థం రూ.5 వేల విలువగల మైక్రోస్కోప్‌ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సంధర్బంగా కుర్మాచలం మనోజ్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపునూరి శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు గట్టు శ్రీవాణి, సముద్రాల అంజయ్య, సంఘునపట్ల సురేందర్, శారద, మల్లిఖార్జున్, ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సిఆర్‌పిలు సురేందర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రల పంపిణీ

జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్

ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్ :ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీకు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేట ర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ క ట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ధి కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలనిజిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రశంసా పత్రం అందుకున్న వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ను కళాశాల విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు సోమవారం కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, రవీందర్, మహేందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ, జ్యోతి తదితరులు అభినందించారు.

## భార్య చనిపోయిందని మనస్తాపంతో భర్త మృతి

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : తన భార్య గత మూడు నెలల క్రితం అనారోగ్య సమస్యల వలన మరణించడంతో మనస్థాపంతో ఆదివారం రోజున సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయిన యువకుడు. జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామానికి చెందిన బందెల రాజశేఖర్ 35 సం, తండ్రి గంగరాజం అనుతడి భార్య గత మూడు నెలల క్రితం అనారోగ్య సమస్యల వలన మరణించడంతో ఒంటరి తనంగా బాధపడి తీవ్ర మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆదివారం రోజున సాయంత్రం సమయంలో తన ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడు అని మృతుని తల్లి బందెల గంగు ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రైమరీ, పిఎం విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించాలి

పుప్పాల శ్రీకాంత్

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌తో పాటు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని ఐసీడీఎస్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా ఐసీడీఎస్ పై మొత్తం నిర్వీర్యం చేసే పద్ధతిలో ఎన్ఐపిని అమలు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. జగిత్యాల జిలా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టారు. సీఐటియు జగిత్యాల జిల్లా కో కన్వీనర్ కోమటి చంద్రశేఖర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.రజిత, కార్యదర్శి జి.స్వప్న, సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

## వేడుకల్లో కొనియాడిన పలువురు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల్లో జగిత్యాల ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో గల సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి బహుజన రాజ్య స్థాపనకు సామాజిక న్యాయం కోసం ఆలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. నరేందర్‌రెడ్డి, కుల సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు

**రాజన్న సిరిసిల్ల :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌సిటీ:** పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్, గుడిసెల రమేష్‌లు పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అలుగునూర్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల సభలో పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను సిరిసిల్ల గౌడ సంక్షేమ సంఘం, గోప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల మొదటి బైపాస్‌లోని నర్సింగ్ కాలేజ్ చౌరస్తాలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదుగు గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ గౌడ హాస్టల్ అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్‌లు హాజరయ్యారు. . ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్, గోప జిల్లా అధ్యక్షులు కంచర్ల అమరేందర్ గౌడ్, నాయకులు పులి లక్ష్మీ పతి గౌడ్, బోలగం నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**చొప్పదండి:** బడుగు, బలహీన వర్గాల ప్రజలను వేదించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కొలిమికుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. మాజీ ఎంపిటిసి తోట కోటేష్, నాయకులు తిరుపతి, గుడాల శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల వెంకట్రాజం, పంజాల శ్రీనివాస్, కైరి రామకృష్ణ, బత్తిని కనకయ్య, సతీష్, నిరంజన్, నాగరాజు, సాగర్, రాజు, రమేష్, కనకయ్య, పర్శరాములు పాల్గొన్నారు.

**కరీంనగర్‌సిటీ:** భారత తొలి తెలుగు విప్లవకారుడు, మొదటి బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న గౌడ్ అలుపెరగని పోరాటం చేసిన వీరుడు అని కొనియాడారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లోని చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద వెలిచాల రాజేందర్‌రావు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కరీంనగర్ రూరల్ మండలం చర్లబూత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సంధర్బంగా మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు, గౌడ సంఘం నాయకులు, పలువురు అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంట:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం, కుమారి, స్పందన, విద్యాకమిటీ చైర్మన్ల రాజు తదితరులున్నారు.

**రామడుగు:** బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల సంధర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అనుపురం వీరయ్య, పూరెళ్ల మనోజ్ కుమార్, అనుపురం వెంకటేష్, పూరెళ్ల శ్రీకాంత్, మడ్డి మనోజ్, పూరెళ్ల రాజశేఖర్, గుర్రం శ్రీకాంత్, మూల శ్రీనివాస్ గౌడ్, పొన్నం మల్లేశం, అనుపురం శ్రీనివాస్, మూల వెంకటేష్ గౌడ్, బత్తిని శ్రీను గౌడ్, అనుపురం శ్రీను గౌడ్, అనుపురం వీరయ్య, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**చిగురుమామిడి:** బహుజనుల ఆరాధ్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలను కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం గౌడ్ ఆద్వర్యంలో బహుజనుల, వివిధ పార్టీల నాయకులతో కలిసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చిట్టుమల్ల శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సంఘం అధ్యక్షుడు విజ్జగిరి ఏరుకొండ రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు సదానందం, పూదరి వేణు, శ్రీరామోజు రాజ్‌కుమార్, మార్క రాజు, పరకాల కొండయ్య, బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడుఎండిసర్వర్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి, ఆరెల్లి మల్లయ్య, రాజు గౌడ్‌ల ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌లు పాల్గొని సర్వాయి పాపన్న చరిత్రను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జమ్మికుంట పురప్రముఖులు సుంకరి రమేష్, పరశురాం, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న , గూడెపు సారంగపాణి, హమాలీ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగ పాణి, దేశిని రాధా సదానందం, పాల్గొన్నారు.

**చొప్పదండి:** సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బొడిగె నంది గౌడ్, బొడిగె హన్మంతు, ముద్దం తిరుపతి, బందారపు అజయ్, గుర్రం రమేష్, మునిగాల చందు, బైరగోని కిట్టు, మునిగాల సుధాకర్, పెరుమాండ్ల రవీందర్, పాల్గొన్నారు.


**కరీంనగర్:** మానకొండూర్ మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలను ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ హాజరై సర్వాయి పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చెర్లబూత్కూర్‌లో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో గౌడ నేతలు తరలివెళ్లారు. కార్యక్రమంలో మల్యాల రాములు, ఏరుకొండ లక్ష్మయ్య, ఎరుకల శ్రీనివాస్, అరుకాల శ్రీనివాస్, బండి మహేష్, కత్తి తిరుపతి, దూలం తిరుపతి, కత్తి ప్రేమ్, కత్తి నీలేష్, దరిపెల్లి సంపత్, వాసన భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.


**గొల్లపల్లి :** పీడితులు ,బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు గొప్ప బహుజన విప్లవకారుడు ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ .సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు చిల్వాకోడూర్ గ్రామంలో సంఘ పెద్దలు, వివిధ కుల సంఘం నాయకులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షులు మునిగాల రాయాలింగ్ గౌడ్, మాజీ అధ్యక్షులు గుండ సాయిలు గౌడ్, పల్లె యాదగిరి గౌడ్ ,చెరుకు మల్లేష్ గౌడ్, గుండ శ్రీను గౌడ్, కచ్చు కొమురయ్య, తాడూరి సత్యనారాయణ, నర్సపురం రవీందర్, మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్, గురిజాల బుచ్చిరెడ్డి ,కనుకుట్ల రాం రెడ్డి, పాల్గొన్నారు.


**ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. గౌడ సంఘం నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల:** వీరోచిత పోరాటానికి సమానత్వానికి ప్రతీకగా పాపన్నగౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూధన్, శ్రీనివాస్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం సోమవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్‌మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, ఐక్య సంఘంఅ ధ్యక్షులు అంకం రాజేశం, నాయకులు బింగి మనోజ్‌కుమార్, కొత్తురి స్వామి, గుర్రం రవిగౌడ్, కోడురి శంకర్‌గౌడ్, మొగిలి గౌడ్, గడ్డమీది గంగయ్య, కోలాపురం రమేష్, కంచర్ల శ్రీనివాస్,దుమాల నర్సయ్య, దుర్గయ్య, కిషన్ పాల్గొన్నారు.


జగిత్యాలటౌన్


రాజన్న సిరిసిల్ల


కరీంనగర్‌సిటీ


జమ్మికుంట


చొప్పదండి


రామడుగు


చిగురుమామిడి


జమ్మికుంట


గొల్లపల్లి

## పోడు రైతులకు అన్యాయం జరగదు:ఎఫ్‌డిఒ

ప్రజాపక్షం / చింతలమానేపల్లి :పోడు రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి కేటాయించేందుకు అటవీశాఖ సిద్ధంగా ఉందని కాగజ్ నగర్ ఎఫ్‌డిఒ సుశాంత్ బొబాడే తెలిపారు. సోమవారం చింతలమానేపల్లి మండలం ఖర్జెల్లి రేంజ్ పరిధిలోని దిందా, బందల్తేటి గ్రామ రైతులతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విట్టల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిఒ మాట్లాడుతూ, పోడు వ్యవసాయం పేరుతో పెద్ద ఎత్తున అడవులు నరికివేతకు గురవుతున్నాయని, అటవీభూమిని రక్షించేందుకు మొక్కలు నాటుతున్నామని చెప్పారు. ఇప్పటికే తమ పరిధిలో ట్రెంచ్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. అయితే, దశాబ్దాలుగా పోడుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులను పక్కనపెట్టబోమని, ఒక్కో కుటుంబానికి మూడు ఎకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు అందించిన భూమిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి భూముల కేటాయింపును పర్యవేక్షిస్తామని వెల్లడించారు. అనంతరం ఎంఎల్‌సి దండే విట్టల్ మాట్లాడుతూ, పోడు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి కుటుంబానికి కనీసం నాలుగు ఎకరాల వరకు భూమి ఇప్పించేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపిపి దుబ్బుల నానయ్య, ఎఫ్ఆర్ఒ సుభాష్, కౌటాల సిఐ సంతోష్, దిందా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ పట్టా పాసులు ఉంటేనే ఎరువులా?

### చెన్నూరు మాజీ పాక్స్ చైర్మన్ నిర్వాకంపై రైతుల ఆగ్రహం

ప్రజాపక్షం/చెన్నూరు:పదవీకాలం ముగిసినా, చెన్నూరు మాజీ పాక్స్ చైర్మన్ తీరు మాత్రం మారలేదని రైతులు మండిపడుతున్నారు. ఎరువుల అమ్మకాల్లో కలగజేసుకోకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా, ఒరిజినల్ పట్టా పాసు పుస్తకం ఉంటేనే ఎరువులు ఇవ్వాలని సిబ్బందిపై ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగా సోమవారం వర్షంలో గంటల తరబడి ఎదురుచూసి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత కొద్ది రోజులుగా ఎరువులు అందుబాటులో లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో మాజీ చైర్మన్ తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వ్యవసాయాధికారులు వెంటనే పాక్స్ కార్యాలయం వద్దకు చేరుకుని ఎరువుల సరఫరాను తిరిగి ప్రారంభించారు. దీంతో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా రైతులు ఎరువుల కోసం ఎగబడ్డారు. నియోజకవర్గంలో ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో, మాజీ చైర్మన్ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండేళ్లుగా సహకార సంఘంలో అనేక అక్రమాలు జరిగాయని, అయినప్పటికీ మంత్రి అండదండలతో మరోసారిచైర్మన్ పదవి దక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు . దీనిపై మంత్రి దృష్టి సారించి, అర్హుడైన వ్యక్తికే పదవి ఇవ్వాలనివారు కోరుతున్నారు.

# భారీ వర్షాలకు జలమయమైన మంచిర్యాల

### మాజీ ఎమ్మెల్యేదివాకర్ రావు పర్యటన



ప్రజాపక్షం/మంచిర్యాల :మంచిర్యాల పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హమాలివాడ, టు టౌన్ ప్రాంతాలు నీటమునిగాయి. డ్రైనేజీలు నిండి రోడ్లన్నీ వాగులను తలపిస్తున్నాయి. వర్షపు నీరు ఇళ్లలోకి చేరి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోకి విషసర్పాలు చేరడంతో భయభ్రాంతులకు గురైన ప్రజలను మంచిర్యాల మా జీ శాసనసభ్యుడు నడిపెల్లి దివాకర్ రావు పరామర్శించా రు. పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న దివాకర్ రావు ము న్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. ఇళ్లలోకి చేరిన నీటిని త క్షణమే తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసి, నీరు ఇళ్లలోకి రాకుండా చర్యలు తీసుకోవాల ని కోరారు. అలాగే, వర్షాలు తగ్గిన తర్వాత వ్యాధులు ప్ర బలే అవకాశం ఉన్నందున, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల ని వారణకు స్ప్రే చేయించాలని అధికారులకు సూచించారు. క్లిష్ట సమయంలో బిఆర్ఎస్ శ్రేణులు, పట్టణ యువత ప్రజలకు అందుబాటులో ఉండి సహాయం అందించాలని దివాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, సీనియర్ నాయకులు గోగుల రవిందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి శ్రీనివాస్, అంకం నరేష్, తోట తిరుపతి, శ్రీరాముల మల్లేష్, నాయకులు కర్రు శంకర్, జెట్టి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశం



ప్రజాపక్షం/మందమర్రి:సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం లక్ష్యంగా మందమర్రి ఏరియాలోని కెకెఓసిపి గనిలో సోమవారం మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ సమావేశం జరిగింది. సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి ఏరియా జిఎం ఆర్. విజయ ప్రసాద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సంస్థ లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, యంత్రాల సరైన వినియోగం, కార్మికుల సంక్షేమం, ఆర్థిక అంశాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, సవాళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. కార్మికులు అందించిన విలువైన సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం విజయ ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ నిబద్ధతతో, సమష్టిగా కృషి చేస్తే సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బాలాజీ భగవతి ఝా, ఆర్‌విఎస్ఆర్‌కె ప్రసాద్, ఎస్. శ్యాంసుందర్ పటేల్, కె. కిరణ్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, మేనేజర్ శ్రీధర్ గౌడ్, సంక్షేమ అధికారి సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం సంస్థ పురోగతికి, కార్మిక శ్రేయస్సుకు దిశానిర్దేశం చేసిందని అధికారులు పేర్కొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు

### ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్



ప్రజాపక్షం / మంచిర్యాల:తెలంగాణలో కురుస్తున్న ఎడతెరపు లేని వర్షాల నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాలలో వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, వెంటనే మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఎక్కువ కాకముందే జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతుంటే వార్డెన్లు మాత్రం ఇండ్లలో ఉండిపోతున్నారని, అధికారులు దీనిపై దృష్టి పెట్టి వార్డెన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలి అని తెలిపారు. వర్షాల కారణంగా చలి తీవ్రత పెరిగినందున వసతి గృహాలలో వాటర్ హీటర్లు ఏర్పాటు చేయాలని, త్రాగు నీరు, శానిటేషన్, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

# గ్రామసంఘ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు



ప్రజాపక్షం/జైపూర్:జైపూర్ మండ ల కేంద్రంలోని గ్రామ సంఘ స్థలా న్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సుమారు 300 మంది స్వయం సహాయక సంఘా ల మహిళలు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు మద్దుల సునీత, ప్రధాన కార్యదర్శి జ్యోష్న, కోశాధికారి దీపికతో పా టు శకుంతల, రఫియా, పద్మ, సత్యవతి, భాగ్య తదితరులు మాట్లాడుతూ గతంలో మహిళల సమావేశాల కోసం అప్ప టి ఎమ్మెల్యేఆదేశాలతో కేటాయించిన స్థలాన్ని స్థానికేతరు లు ఆక్రమించి అమ్మకానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సర్వే నంబర్ 152లో లబ్ధిదారుల భూములను కూ డా కొంతమంది నేతలు, వ్యక్తులు ఆక్ర మించారని వాపోయారు. తహసీల్దార్ ఎంక్వైరీ పేరుతో కాలయాపన చేస్తూ త మ వినతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆ రు నెలల్లో ఇల్లు నిర్మించకపోతే భూమి తిరిగి ప్రభుత్వానికి చెందుతుందని గుర్తు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామ సంఘ స్థలంలో మహిళా ఇందిరా భవన్ నిర్మించాలని, సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ నాయకులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం: కలెక్టర్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సర్దార్ పాపన్న గౌడసామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు.రైతుల హక్కుల కోసం పోరాడి,ప్రజల్లో ఆత్మగౌరవం,ధైర్యస్ఫూర్తి నింపారని,పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం,పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆర్డీఓ రత్నకళ్యాణి,బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్,సిపిఓ జీవరత్నం,డిటిఓ సరోజ,గౌడ్ సంఘం నాయకులు,సభ్యులు,అధికారులు,సిబ్బంది,పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి



ప్రజాపక్షం/నస్పూర్ :వరదలతో నష్టపోయిన రైతులకు తక్షణం నష్టపరిహారం అందించాలంటూ బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం సమర్పించారు. లక్షెట్టిపేట్ మండలం కొమ్ముగూడెం గ్రామంలోని చెరువు గండిపోవడంతో 200 ఎకరాలకు పైగా నాట్లు నీటమునిగిపోయి పూర్తిగా నష్టం వాటిల్లిందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. తాము పెట్టిన పెట్టుబడులు వృథా కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట నష్టాన్ని అధికారుల ద్వారా అంచనా వేయించి, నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్‌కుమార్, సత్రం రమేష్, బియ్యాల సతీష్‌రావు, బొప్పు కిషన్, బొక్కనపల్లి సతీష్, సిరిమల్లె వెంకటేష్, కుర్రే చక్రి, మద్ది సుమన్, రెడ్డిమల్ల అశోక్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## లోలెవెల్ వంతెన వద్ద పోలీసుల పర్యవేక్షణ

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్టు 12, 16 గేట్లు నాగమడుగు లోలెవల్ వంతెన వద్ద నిజాంసాగర్ పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కురుస్తున్న వర్షాలకు పూర్తిస్థాయిలో నిండుకుని ఎగువ నుండి వస్తున్న వరద నీటిని మాంజీరాలోకి వదిలిపెడుతున్న నేపథ్యంలో లోలెవల్ వంతెనపై ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎవరూ వెళ్ళకుండా, ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇరువైపులా పోలీసులు ప్రజలు ఎవరూ నీటిలోనికి వెళ్ళకుండా వారికి తెలియజేస్తూ వేరే మార్గం గుండా వెళ్ళాలని సూచిస్తున్నారు.

## నిరంతర వర్షాలు — అప్రమత్తంగా ఉండండి

### జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు తలెత్తితే వెంటనే లోకల్ పోలీస్ అధికారులకు, డయల్ 100కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670551కు సమాచారం అందించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, వైద్య శాఖలతో సమన్వయం చేస్తూ తక్షణ సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. వాగులు, చెరువుల వద్దకు వెళ్లరాదని, వాటర్‌ఫాల్స్ సందర్శనలు మానుకోవాలని హెచ్చరించారు. వర్షానికి తడిసిన విద్యుత్ స్తంభాలు తాకరాదు, శిథిలావస్థలోని ఇళ్లలో ఉండరాదు, వర్షపు నీరు ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు దాటరాదని ఎస్‌పి సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పేకాట దందాపై టాస్క్ ఫోర్స్ దాడి

ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :సిర్పూర్ (టి) రైల్వే స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.26,470 నగదు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ప్రతాప్ మాట్లాడుతూ పట్టుబడిన వారిలో బింగినేని తిరుపతి (చింతకుంట), బి. రాజు (సిర్పూర్), ఎ. మహేశ్వర్ (చింతకుంట)గా గుర్తించామని, చంకపురి మోహన్, బండా రవి, మొహమ్మద్ గుడ్డు, ఎనుములే సునీల్, నవీన్, తమ్మ పరారయ్యారని తెలిపారు. కేసు నమోదు చేసి పట్టుబడిన వారిని సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. దాడిలో ఎస్‌ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుళ్లు విజయ్, మధు, రమేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అమలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ప్రీప్రైమరీ,పీఎం శ్రీ విద్యా విధానాలను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అమలు చేయాలని,ఈ బాధ్యతలను అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్‌లకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ,ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య అందించడానికి తమ యూనియన్ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.అయితే,ప్రీప్రైమరీ,పీఎం శ్రీ విద్యపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని అన్నారు.ఈ విధానం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకపోగా,ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఆరు సంవత్సరాల లోపు పిల్లలక విద్యతో పాటు పౌష్టికాహారం కూడా చాలా ముఖ్యమని,ఇది వారి శారీరక,మానసిక ఎదుగుదలకు అత్యంత అవసరమని అన్నారు.పౌష్టికాహారం లేకపోతే ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా వారికి రావని,ఇది భావితరాలకు ఆటంకంగా మారుతుందని హెచ్చరించారు.ప్రీప్రైమరీ,పీఎం శ్రీ విద్యాబోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్‌లకు అప్పగించి,విద్యా వాలంటీర్‌లకు నిర్ణయించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలని కోరారు.అలాగే ఐసీడీఎస్ కు సంబంధం లేని అదనపు పనులను రద్దు చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కొత్త జాతీయ విద్యా విధానంపై అభ్యంతరాలు అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ జిలా కార్యదర్శి బి.లలిత మాట్లాడుతూ,2020లో కేంద్రం ఆమోదించిన నూతన జాతీయ విదాయ విధానం ఐసీడీఎస్,ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందని విమర్శించారు.ఈ విధానం కార్పొరేట్ సంస్థలకు విద్యారంగంలో జోక్యం చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని,సైన్స్ బదులు మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తుందని ఆమె ఆరోపించారు.తెలంగాణ ప్రభుత్వం ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి వి.శైలజ,జిల్లా ఉపాధ్యక్షురాలు రజియా, బి.ప్రసాద,రమ్య,జిల్లా సహాయ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత..



**ప్రజాపక్షం/తానూర్:**ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిప్పర కృష్ణ అన్నారు.శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని బోసి,గ్రామంలో ప్రసిద్ధి గాంచిన మహాదేవుని ఆలయంలో అయన కుటుంబ సభ్యులతో,కలసి,ప్రత్యేక పూజలు చేసి,పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలో పూజలు చేసి మహాప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆలయాలలో నిర్వహించే అన్నదానం మహా ప్రసాదం లాంటిదని,మహాదేవుని ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలు ఆయురారోగ్యాలతో,వర్ధిల్లాలని ఆకాంక్షనుఆ యన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం మున్నూరు కావు సంఘం అధ్యక్షుడు రోళ్ళ రమేష్,ఏఎంసీ డైరెక్టర్ తోట రాము,గ్రామ ఆలయ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు,మహిళలు ,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసానికి నిరసనగా ర్యాలీ



**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తానూర్ మండల్ బోసి గ్రామం చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం జరిగినందుకుగాను రజక,బిసి,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగినది.అ తర్వాత పాదయాత్రగా ఆర్‌డిఓ ఆఫీస్ వరకు వెళ్లి నిందుతలని కఠినంగా శిక్షించలని అలాగే కాంస్య విగ్రహ ప్రతిష్టాపన కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కు అందించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో రజక,బిజి,దళిత సంఘాల నాయకులు సుంకేట పోశెట్టి బాజీరావ్,మహేశ్,దిగంబర్ సాయి మాజీ కౌన్సిలర్ దిలీప్,గోనె శంకర్,శల్కె ఆనంద్,న్యాయవాది దేవిదాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పంట పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :**కాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ, నజ్రూల్‌నగర్, సీతానగర్ గ్రామాలలోని పంట చేనులు, వరి పొలాలను మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంట పొలాల్లో చేరిన వర్షపునీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపుకునేలా చూడాలని రైతులకు సూచించారు. అంతర కృషి చేయాలని, వేరుకుళ్లు తెగులు రాకుండా కాపర్ ఆర్సిక్లోరైడ్ (సిఒసి) 3గ్రాములు, మందును కలిపి లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ల చుట్టూ పోయాలన్నారు. (మాల్టి కె) 13.0.45 నీటిలో కరిగే ఫర్టిలైజర్ 510 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలని అదే విధంగా వరిపంట విషయంలో (120 నుండి 125 రోజుల) స్వల్ప కాలిక రకాలను నేరుగా విత్తుకోవడానికి అనుకూలమని, నీటి ముంపుకు గురైన పొలాల్లో సల్ఫైడ్ దుష్ప్రభావం రాకుండా మురుగు నీటిని బయటకు పంపించాలని సూచించారు. నాట్లు వేసిన తర్వాత ప్రతీ 2 మీటర్‌కు కాలి బాటలు తీయాలని అన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులకు సంప్రదించాలని సూచించారు. ఎఒ వెంట ఎఈఓ శైలేష్, రైతులు ఉన్నారు.

## ప్రజా ప్రదేశాల్లో డిజెలకు అనుమతి లేదు: నిర్మల్ ఎస్‌పి హెచ్చరిక

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**ప్రజా ప్రదేశాల్లో అధిక శబ్ద పరికరాలైన డిజెలు,లౌడ్ స్పీకర్లు,సౌండ్ యాంప్లిఫైయర్‌ల వాడకం పై నిర్మల్ జిల్లా ఎస్‌పిడా.జి.జానకి షర్మిల కఠినమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.నిర్మల్ జిల్లా పరిధిలోని కొన్ని వాణిజ్య సంస్థలు ఈ అధిక శబ్ద పరికరాలను తయారు చేసి అద్దెకు ఇవ్వడం వల్ల ప్రజలకు అసౌకర్యం,చిరాకు కలగడంతో పాటు వారి ఆరోగ్యంపైన కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఎస్‌పి తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ఆమె కొన్ని ముఖ్యమైన నిబంధనలను వెల్లడించారు.పగటిపూట(ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు)నివాస ప్రాంతాల్లో 55 డెసిబెల్స్ మాత్రమే శబ్ద పరిమితిని పాటించాలని ఆమె స్పష్టం చేశారు.రాత్రి 10 గంటల తర్వాత నుంచి ఉదయం 6 గంటల వరకు డిజెలు,లౌడ్ స్పీకర్లు,సౌండ్ యాంప్లిఫైయర్‌లను పూర్తిగా నిషేదించారు.అలాగే ఆసుపత్రులు,విద్యా సంస్థలు వంటి సైలెంట్ జోన్‌లలో లౌడ్ స్పీకర్లు,డిజెల వినయోగం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదు.ఈ నిబంధనలను ఎవరైనా అతిక్రమించినట్లయితే,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని ఎస్‌పి హెచ్చరించారు.ఎవరైనా లౌడ్ స్పీకర్లు లేదా డిజెలను ఉపయోగించాలనుకుంటే,సంబందిత సబ్ డివిజన్ పోలీస్ అధికారి(ఎస్‌డిపిఓ) నుండి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ ఆదేశాలను జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల హౌస్ ఆఫీసర్లకు కఠినంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.శబ్ద కాలుష్యాన్ని అరికట్టడంలో ప్రజలందరూ సహకరించాలని నిర్మల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఒకవేళ పక్క రాష్ట్రాల నుంచి ఎవరైనా ఈ పరికరాలను తీసుకొచ్చి ఉపయోగిస్తున్నట్లయితే,వెంటనే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## నదిలా మారిన జూనియర్ కళాశాల ఆవరణం..

### ఆగిన నీటితో కళాశాలకు వచ్చే విద్యార్థులకు తప్పని తిప్పలు..
### సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న గడ్డం సుభాష్..



**ప్రజాపక్షం/ముధోల్ :**గత రెండు మూడు రోజులుగా కురుస్తోన్న వర్షాలకు మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం అంతా నదిలా మారింది.కళాశాల ప్రాంగణ ప్రవేశం లోపలి వరకు వర్షపు నీరు ప్రవహిసోంది కళాశాల ఆవరణ ప్రదేశం లోతట్టుగా ఉండడం రోడ్డు ఎత్తుగా ఉండి రోడ్డుకి ఇరువైపుల నుండి వచ్చే నీరు కళాశాలలో చేరడానికి ప్రధాన ద్వారంగా మారింది.సోమవారం ముధోల్ మండల కేంద్రానికి గడ్డం సుభాష్ గ్రామస్తులతో కలిసి కళాశాల పరిస్థితులపై పర్యవేక్షించారు.ఇంతగా వర్షపు నీరు ఆగితే కళాశాలకు వచ్చే సిబ్బందికి,విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలగడమేనని తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి సమస్య తిరిగి పునరావృతం కాకుండా శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విడిసి మాజీ అధ్యక్షుడు నారాయణ,కోశాధికారి మైత్రి సాయినాథ్,బాబు,భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎఫ్‌ఎల్‌టిటిఎంఎల్ మేళా నిర్వహణ

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మోర్తాడ్ నందు సోమవారం ఎఫ్ఎల్‌టిటిఎల్‌ఎం మేళ ను నిర్వహించడం జరిగిందని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు. ఇందులో మోర్తాడ్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు రావడం జరిగిందని ప్రతి పాఠశాల నుంచి ఒక్కో సబ్జెక్టుకు ఒకటి చొప్పున మొత్తం నాలుగుసబ్జెక్టులకు కలిపి నాలుగు టిఎల్‌ఎం లను తీసుక రావడం జరిగిందన్నారు. ఇందులో ప్రతి సబ్జెక్టు నుంచి రెండు చొప్పున బెస్ట్‌గా ఉన్న టిఎల్‌ఎం లను సెలెక్ట్ చేసి జిల్లాకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డికే జగదీశ్వర్, ఏ.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారని ఎంఇఒ సమ్మిరెడ్డి తెలిపారు.

## కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్‌ను అభినందించిన డీవైఎస్‌ఓ పవన్‌కుమార్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**యువ తెలంగాణ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలలో భాగంగా శాతవాహన సైనికాస్ జట్టుకు చీఫ్ కోచ్‌గా ప్రశాంత్ నియామకమైన జిల్లా యువజన, క్రీడా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్‌ను జిల్లా యువజన క్రీడాధికారి పవన్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో సురేష్, దాస్, స్విమ్మింగ్ కోచ్ ఫరూక్, ఆర్చరీ అంతర్జాతీయ క్రీడాకారుడు రవీందర్, పీడీ అనురాధ పాల్గొన్నారు.

## కెజిబివిలో తీజ్ సంబరాలు..

**ప్రజాపక్షం/నేరడిగొండ :**నేరడిగొండ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎస్ ఓ రజిత,ఆధ్వర్యంలో ఆదివాసి బంజారాల తీజ్ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,హాజరై మాట్లాడుతూ బంజారాల ఆడపిల్లల సంస్కృతిక కార్యక్రమం అనవాయితీగా తరతరాల నుండి తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తారని ఇటువంటి కార్యక్రమాలను ముందు తరాలకు నేర్పించి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మన దైనందిన జీవితంలో సంస్కృతి యొక్క గొప్పదనాన్ని దాని ద్వారా అలవర్చుకున్న క్రమశిక్షణనే మనకు శ్రీరామరక్షగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది.జెడ్ పి.ఎస్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,ఏలేటి రవీందర్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

నియోజకవర్గంలోని ఆయా మండలాల లబ్ధిదారులకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో రెండు లక్షల సిఎంఆర్అఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

## దివ్యాంగులకు పెన్షన్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలి

### ముధోల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం గంగామణి సుభాష్



**ప్రజాపక్షం/ముధోల్:**అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ముధోల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం గంగామణి సుభాష్ ఒక ప్రకటనలో కోరారు.దివ్యాంగులైన ఎందరో పెన్షన్ కు అర్హులై ఉన్న నేటి వరకు వారికి పెన్షన్ అందడం లేదు.మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు సొంకాంబ్లె సంతోష్ గత ఏడు సంవత్సరాలుగా పెన్షన్ అందక ఆవేదన చెందుతున్నాడని తెలిపారు.దివ్యాంగుడిగా సదరం సర్టిఫికెట్ తీసుకోవడం ప్రతి ఏటా దానిని రెన్యువల చేయడం దివ్యాంగుడు సొంకాంబ్లె సంతోష్ గత ఏడు సంవత్పసరాలుగా పెన్షన్ అందక ఆవేదన చెందుతున్నాడని తెలిపారు.దివ్యాంగుడిగా సదరం సర్టిఫికెట్ తీసుకోవడం ప్రతి ఏటా దానిని రెన్యూవల్ చేయడం జిల్లా కేంద్రంకు రానుపోను ఖర్చులు అవుతున్నాయే తప్ప పెన్షన్ మాత్రం అందడం లేదని పేర్కొన్నారు.అసలే నిరుపేద కుటుంబమవడంతో దివ్యాంగులు తమ కుటుంబానికి ఎక్కడ భారమవుతున్నామనే ఆందోళనలో ఉన్నారనే భావన వారిలో వ్యక్తమవుతోందన్నారు.ప్రభుత్వం ఆపన్న హస్తంలా నిలిచి త్వరలో దివ్యాంగులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ రూపంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విన్నవించారు.

# ప్రత్యేక ఆధార్ కేంద్రం వినిగించుకోవాలి



ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :దిలావర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం రోజున ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఎంపీ ఓ గోవర్ధన్ మాట్లాడుతూ ఈ యొక్క ప్రత్యేక ఆధార్ కేంద్రం ఆధార్ కార్డు లేని చిన్నపిల్లలకు,ఆధార్ అప్డేట్ చేసు కోవడానికి,ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ తీసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని అంగన్వాడి లో చదివే చిన్న పిల్లలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని మంగళవారం రోజున కూడా యొక్క కేంద్రం నిర్వహించడం జరు గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్ అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి

ప్రజాపక్షం/ముధోల్:నియోజకవర్గ కేంద్ర మైన ముధోల్‌లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముధోల్ గ్రామస్తులు సోమ వారం తహసీల్దార్ శ్రీలతకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు సుమారు 6 నెలల నుండి అవస్థలు పడుతున్నారన్నారు.కొత్త ఆధార్ కార్డుల కోసం దర ఖాస్తు చేసుకోవాలన్నా,ఇప్పటికే ఉన్న కార్డుల్లో తప్పులను సరిదిద్దా లన్నా,కొత్త పెళ్లి చేసుకుని వచ్చినవారి చిరు నామా మార్చా చేయాలన్నా బైంసా పట్టణా నికి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింద న్నారు.ఆధార్ సెంటర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో రౌఫ్ ,ఆఫ్రోజ్,మైమూద్,అబ్దుల్ రహిమ్ ,షాబా జ్‌ఖాన్,సిరాజ్‌తోపాటుతదితరులు ఉన్నారు.

# గణేష్ విగ్రహ ప్రతిమల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా సమాచారం

### పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :గణేష్ విగ్రహ ప్రతి మల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా సమాచారం అందించా లని పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం పోలీసు కమిషనర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదలచేస్తు ప్రతి ఒక్కరు పర్యావరణ అనుకూలమైన వినాయక చవితి జరుపుకోవాలని అన్నారు. గణేష్ మండలిల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తప్ప నిసరిగా తీసుకోవాలని, సంస్కృతి, సంప్రదాయాలకు నిల యమైన పండుగలను ప్రశాంతంగా, కలిసికట్టుగా నిర్వ హించుకోవాలన్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటిలు, యువ జన సంఘలు మీ ప్రాంత పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈనెల 27న వినాయకచవితి పండుగను పురస్కరించుకొని ఆన్‌లైన్ ద్వారా సమాచారం ఇచ్చినట్ల యితే అన్ని గణేష్ మండపములకు సెక్యూరిటి ఇవ్వడానికి, పాయింట్ బుక్ ఏర్పాటుకోసం అనుమతులు ఇవ్వగలమని అన్నారు. కావున నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల లోని ఆయా వీధుల్లో గణపతిని ప్రతిష్ఠించుకునే సంఘుల వారు / కాలనీల వారు దిగువ తెలిపిన లింకు ద్వారా సమాచారం అందించాలన్నారు. http://p olice porta l.tspolice.gov.in/index.htm. అలాగే ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వాడకం చేయాలని, విగ్రహ తయారీదా రులందరు సేంద్రీయ పెయింట్లు వాడాలని, మండపాల నిర్వాహకులు అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందస్తు భద్రతా ఏర్పాట్లు, వర్షం వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్ర త్తలు, మండల నిర్వాహకులు కొంతమంది స్వచ్ఛంద సేవ కులు 24 గంటల పాటు మండళ్ళ వద్ద అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# మహారాష్ట్ర నుంచి భారీగా వరదలు..

### కందకుర్తి వద్ద గోదావరి బ్రిడ్జిని పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్



ప్రజాపక్షం/ఎడపల్లి:మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదలు వస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమీష నర్ పి.సాయి చైతన్య సోమవారం కందకుర్తి గోదావరి బ్రిడ్జి, పుష్కర ఘాట్లను పరిశీలించారు. బోధన్ డివిజన్ పరి ధిలోని రెంజల్ మండలం కందకుర్తి గ్రామం వద్ద ఉన్న ఈ ప్రాంతాల్లో వరద పరిస్థితిని ఆయన స్వయంగా అంచనా వేశారు. నిజాంసాగర్ కాలువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహం కందకుర్తి గోదావరి బ్రిడ్జిని తాకిందని, పుష్కర ఘాట్ వద్ద కూ డా ప్రవాహం ఎక్కువగా ఉందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రెండు, మూడు రోజులు కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నం దున ప్రజలు ఎవరూ కూడా నీటి ప్రవాహం వద్దకు వెళ్లవ ద్దని, అత్యవసర పరిస్థితుల్లో రెంజల్ పోలీస్ స్టేషన్‌ను డయల్ 100ను లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700ను సంప్రదించాలన్నారు. ఈ పర్యవేక్ష ణలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ కె.చంద్రమోహన్, ఎవో సిద్ది రామే శ్వర్, ఎఈఓ గోపి కృష్ణ పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలించిన నాయకులు



ప్రజాపక్షం/నిజాంసాగర్:జాంసాగర్ మండలకేం ద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షా నికి కూలిపోయిన ఇండ్లను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. నిజాంసాగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కూలిపోయిన ఇండ్లను మండల కాంగ్రెస్ అధ్య క్షుడు ఏలే మల్లికార్జున్ పరిశీలించారు. మండలం లోని ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన కూలిపోయిన ఇండ్ల పరి స్థితులను పరిశీలించడమే కాకుండా బాధితులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా తగు న్యాయం చేసేలా చూడా లని తహసీల్దార్ బిక్షపతిని కోరారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిఎంసిలో నాటకీయ పరిణామాలు

ప్రజాపక్షం/నిజామాబాద్ :గత కొంతకాలంగా వివా దాస్పదంగా కొనసాగుతున్న డిచ్‌పల్లి సిఎంసి మెడికల్ కాలేజీ వ్యవహారంలో కాలేజ్ చైర్మన్ షణ్ముఖం మహ లింగం సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావే శంలో సిఎంసి మెడికల్ కాలేజీలో నాలుగు నెలలుగా జరిగిన అవినీతి, అక్రమాలు, నియామకాలు తదితర వివరాలను మీడియాకు వెల్లడించారు. ఎం/ఎస్ ఇంటి గ్రేటెడ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ అనుభవజ్ఞులైన నిపుణులు వైద్య నిపుణుల బృందం స్థాపించిందన్నారు. అక్టోబర్ 2024లో జిల్లాలోని డిచ్ పల్లిలోని సిఎంసి మెడికల్ కాలేజీని వివిధ దశల్లో రూ.200 కోట్లతో మళ్లీ ప్రారంభించి కొనసాగించే దుకు ఒప్పందం కుదిరిందన్నారు.ఐఎంఎస్ఆర్ ప్రయ త్నాలతో 500 పడకల సిఎంసి ఆస్పత్రిని మే 25న రాష్ట్ర అధికారుల ఆమోదంతో ప్రజల కోసం తిరిగి ప్రారంభించామన్నారు. ఏప్రిల్ 2025 లో డాక్టర్ అజ్జ శ్రీనివాస్ అనే వ్యక్తి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షుడినిగా పరిచయం చేసుకు న్నారన్నారు. 200 మంది వైద్యుల నెట్‌వర్క్ ఉందని చెప్పి 30 మందిని నియమించాడన్నారు. ఎంసిఐ, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు నియమించాలని సూచిం చారు. డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పని చేస్తున్న డాక్టర్ మంత్రి సుమంత్ పలువురు వైద్యులు తాత్కలిక నియామకాలతో పనిలోకి తీసుకు న్నామన్నారు. వీరు నామమాత్రంగా ఆస్పత్రికి రావటం వెళ్లడం తప్ప పనిలో కనీస బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. దీంతో రోజుకు 10 మంది రోగులు ఆస్ప త్రికి రావటం లేదని డాక్టర్ అజ్జ శ్రీనివాస్, డాక్టర్ మంత్రి సుమంత్, డాక్టర్ ఎల్.పాండు, డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ సుర్జానిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిం చారన్నారు. 30 మంది వైద్యులు 20 మంది నర్సులు, 15 మంది పారామెడికల్ సిబ్బంది 25 మంది అడ్మిన్ సిబ్బంది 35 మంది దినసరి వేతన కార్మికులున్నారని వీరందరిని సిఎంసి సంస్థల చైర్మన్ నిర్వహణ కమిటీ అనుమతి లేకుండా నియమించారన్నారు. డాక్టర్ అజ్జ శ్రీనివాస్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, ఫార్మసీ దుకాణాల నిర్వహణ, నిర్మాణ పనులు ,వైద్య పరికరాల కొను గోలు క్యాంపస్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కన్నేశారు. మూడు చెక్కులు రూ.5 కోట్లకు ఇచ్చారు. దీని కోసం డైరెక్టర్ పోస్టు ఇచ్చాం. చెక్కులు ఇచ్చారు. రూ.5 కోట్లకు ఇచ్చారు. దీని కోసం డైరెక్టర్ పోస్టు ఇచ్చాం. చెక్కులు ఇచ్చారు. కానీ డ్రా చేయడానికి వెళితే చెక్కుల డ్రాకు అనుమతి ఇవ్వొద్దని లెటర్ ఇచ్చా దన్నారు. గోపతి రవికుమార్, బానోత్ ప్రీతి యాజమా న్యంలోని ములుగులోని మెస్సర్స్ బాలాజీ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ నుంచి ఎ.శంకరచారి మధ్యవర్తిగా రూ.92 లక్షల విలువైన పాత వైద్య పరికరాలను కొను గోలు చేశారని, ఈ డబ్బు చెక్కుల రూపంలో చెల్లించా మన్నారు. వీటిలో రూ.72 లక్షల సామాగ్రి ఇంకా అందివ్వలేదని ఏప్రిల్ 8, 2025 లో రూ.88,84,790 విలువైన పరికరాలను కొనుగోలు చేశారు. సిఎంసి నుంచి తీసుకున్న వేకెంట్ చెక్కులను చైర్మన్ అనుమతి లేకుండా అక్కడ అందజేశారన్నారు. దీనిపై ఆ కంపెనీ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఆ తర్వాతనే అజ్జ శ్రీనివాస్‌ను జూన్ 10న తొలగించార న్నారు. హైపవర్ కమిటీ చివరకు అజ్జ సర్టిఫికెట్లపై కూడా అనుమానాలు వ్యక్తం చేసింది.హెచ్ఓడిఎస్, ఎన్ ఎంసీలు అజ్జ శ్రీనివాస్ దరఖాస్తును తిరస్కరించాయ న్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన మంత్రి సుమంత్ నిజామాబాద్‌లోని మెడికల్ కాలేజీలో చేరినట్లు చెప్పు కున్నారు. అయితే ఆయన వాదనకు ఆధారాలు లేకపో యినా డాక్టర్ అజ్జ శ్రీనివాస్ గట్టిగా సిఫారసు చేశార న్నారు. ఆవిధంగా ఆయనను సిఎంసి సంస్థలలో ఫ్యాకల్టీ సభ్యునిగా నియమించారని ప్రభుత్వ సేవ నుండిసరైన రిలీవ్ ఆర్డర్‌ను సమర్పించడంలో అతని అర్హతలు, అనుభవానికి సంబంధించిన అవసరమైన సర్టిఫికెట్లను సమర్పించలేదన్నారు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదన్నారు. ఇలా విఫలమైనందున జూన్ 10న తొలగించామన్నారు. వాస్తవానికి ఇతనిపై ప్రభుత్వ మెడికల్ కాలేజీకి ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తు న్నామన్నారు. ఇతనికి కూడా సీఎంసీ మెడికల్ కాలేజీకి ఇక నుంచి ఎలాంటి సంబంధం లేదన్నారు. చావనైనా చస్తాను గానీ మెడికల్ కాలేజీ నుండి తప్పుకోనన్నారు. చైర్మన్ అప్రూవల్ లేకుండా 120 మంది నియామకం చేస్తారని అర్హత లేని వారిని తొలగించామన్నారు. పూర్తి వివరాలతో వాస్తవాలను నిజామాబాద్ గ్రామీణ ప్రజ లకు తెలిసేలా న్యాయం చేయండని సిఎంసి మెడికల్ కళాశాల చైర్మన్ షణ్ముఖ మహలింగం అన్నారు.

# ఎడపల్లి మండలంలో 84ఎంఎం వర్షపాతం నమోదు



ప్రజాపక్షం/ఎడపల్లి:అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు జనం ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఎడ పల్లి మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి వర్షం కురు స్తూనే ఉండటంతో చెరువులన్నీ నిండు కుండలా దర్శనమిస్తున్నాయి. మండలంలో 84.2ఎంఎం వర్ష పాతం నమోదైనట్లు తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలే దశలో ఉన్న ఇండ్లలో నుంచి ప్రజలు వేరే స్థలాలకు వెళ్లాలని సూచించారు. వర్షాల కారణంగా మంగళ్పాహాడ్ గ్రామంలో రెండు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని, వారిని స్థానిక రెవెన్యూ సిబ్బంది సురక్షిత స్థలాలకు తరలించడం జరిగిందని ఆయన తెలి పారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావొద్దని ప్రవా హాలు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రజావాణికి 52 ఫిర్యాదులు

ప్రజాపక్షం/నిజామాబాద్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణా రెడ్డి అధికారులను సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల స ముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్ట ర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తి యాన్ మావీ, జడ్పీ సీఈఓ సాయగౌడ్, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంక టేశ్వర్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదు లను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూ చించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో లేక చిన్నారి మృతి..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ లో నివాసం ఉంటున్న పార్పెల్లి గ్రామానికి చెందిన కాపుల హరీష్ మేడి పల్లిలోని పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తు న్నాడు.ఆయన కూతురు హర్షలి నిర్మల్ పట్టణంలోని విన్నర్స్ స్రైట్స్ స్కూల్లో నర్సరీ చదువుతుంది.ఆదివారం సాయంత్రం జ్వరం రావడంతో పట్టణంలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలకు తిరి గారు.ఎక్కడ వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తిరిగి మళ్ళీ ఇంటికి తీసుకెళ్లారు.జ్వరం సిరపు వేసి పడుకోపెట్టారు.మధ్యరాత్రి జ్వరం తీరం అవ్వడంతో మళ్లీ ఆస్పత్రికి వెళ్లారు.అప్పుడు కూడా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో తెలిసిన వారి ద్వారా ఓ ప్రైవేట వైద్యురాలు దగ్గరికి తీసుకెళ్లారు.అప్పటికే లేట్ కావడంతో పాప మృతి చెందిందని నిర్ధారణ చేశారు.వైద్యులు అందుబాటులో లేకపోవడంతోని చిన్నారి మృతి చెందిందని తల్లిదండ్రులు బోరును విలపిస్తున్నారు.

## 39 గేట్లు ఎత్తివేత

ప్రజాపక్షం/భీమ్‌గల్ :ఉత్తర తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగ ర్‌కు ఎగువన కురుస్తున్న వర్షాలతో నిండు కుండలా మారింది.గత వారం రోజుల నుండి ప్రాజెక్టులోకి వరద కొనసాగుతుండటంతో సోమవారం నాడు డ్యాం అధికారులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 9 గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని వది లారు.ప్రాజెక్టులోకి వరద కొనసాగుతుండటంతో మధ్యాహ్నం 24 గేట్లను ఎత్తి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.గంట గంటకు నీటి ప్రవాహం పెరగడంతో 34 గేట్ల ద్వారా 1.52లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు.సాయంత్రం వరకు నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో 39 స్పిల్‌వే గేట్ల ద్వారా 2లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు.నీటి ప్రవాహం ఇలానే కొన సాగినట్లయితే మరిన్ని గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉందంటు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.గేట్లు తెరవడంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి నెలకొంది.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.

# సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి









**ప్రజాపక్షం / కాసిపేట** :కాసిపేట మండలంలోని కొండాపూర్ చౌరస్తాలో గౌడ సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బహుజన పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల సలహాదారు పల్లె మల్లయ్య మాట్లాడుతూ 350 సంవత్సరాల క్రితమే సర్వాయి పాపన్న తెలంగాణలో బహుజన రాజ్యాన్ని స్థాపించారు. 30 సంవత్సరాలు పాలన చేసి బహుజన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారు అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో బహుజనులంతా ఐక్యంగా రాజ్య స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల ఆధిపత్యానికి ఎదురుగా బహుజనుల సత్తా చూపాల్సిన సమయం వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో ఐక్యంగా బహుజన ఉద్యమానికి బలం చేకూర్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సలహాదారులు నేరెల్లి బుగ్గయ్య గౌడ్, కోడూరు గురువయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోడేటి రాజా గౌడ్, యూత్ కమిటీ అధ్యక్షులు కోయాడ అంజన్న గౌడ్, కార్యదర్శి శ్రావణ్ గౌడ్, బుర్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లి:**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దండేపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు బండి రవి గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో జరిగిన పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రవి గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాలను ఏకం చేశారని, తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధ సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణలోని 32 కోటలను జయించారని కొనియాడారు. బహుజన సమాజానికి రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి ఆయనే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, కోశాధికారి బొమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు పొన్నం చిన్నగౌడ్, బుర్ర పోషగౌడ్, పోడేటి శంకర్ గౌడ్, బిసగోని రామస్వామి గౌడ్, బుర్ర రవి గౌడ్, బైరవేని బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జన్నారం** :జన్నారం మండల కేంద్రంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసాని శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వల్లాల నర్సా గౌడ్, పొనకల్ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్ గౌడ్, ఇంధనపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు మూల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్** :మహనీయుల ఆశయ సాధనకు అందరూ ఐకమత్యంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయిల ఆగడాలను తట్టుకుని ఎదిరించిన మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తుచేశారు. సౌకర్యాలు లేని రోజుల్లో సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసి బహుజనుల కోసం పోరాడారని వివరించారు. అలాంటి మహనీయుల ఆశయ సాధనకు మనమంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సజీవన్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, నాయకులు అజ్మీర శ్యామ్ నాయక్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ప్రతినిధులు రమేష్, ప్రణయ్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**నస్పూర్** :బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి కలెక్టర్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీడితులు ఏకమైతే రాజ్యాధికారం సాధించవచ్చని చాటి చెప్పిన మహనీయుడు పాపన్న గౌడ్ అని తెలిపారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు ఆయన స్వంత సైన్యాన్ని సిద్ధం చేసుకొని బహుజన రాజ్యం స్థాపించారని వివరించారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం మొగలాయిలను ఎదిరించి అహర్నిశలు కృషి చేసిన యోధుడు అని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు వారి వీరగాథలు చేరేలా జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వెనుకబడిన తరగతుల ప్రతినిధులు, గౌడ సంఘాల నేతలు పాల్గొన్నారు.

**మందమర్రి** :మందమర్రి పాత బస్టాండ్ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ పాపన్న గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన మహారాజు అని పేర్కొన్నారు. 12 మందితో ప్రారంభించి 12 వేల సైన్యాన్ని నిర్మించి మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడు పాపన్న గౌడ్ అని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ కనకయ్య గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, కత్తి నరసయ్య గౌడ్, నోముల వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ధర్పల్లి:**మూడేళ్లుగా విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి రాకపోవటం చాలా బాధాకరమని గౌడ సంఘం నాయకులు మురళిగౌడ్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్నారు. సోమవారం 379వ జయంతి వేడుకలు ధర్పల్లి మండలంలోని రామడ్గు ప్రాజెక్టు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**నిజామాబాద్** :సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్‌లోని సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారిఓకంగా జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదిరించేందుకు సర్వాయి పాపన్నగౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమరశంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహారాజ్ అని గుర్తు చేశారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్నగౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్యసాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, బీసీ సంక్షేమశాఖాధికారి నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

**బైంసా:**బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పోరాటానికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో బైంసా పట్టణ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండపు కాశీనాథ్,కార్యదర్శి తాలోడ్ శ్రీనివాస్,తెలంగాణ గౌడ్ సంఘం,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**కడెం:**కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం రోజున గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బొంగు గంగన్న,గాజర్ల లక్ష్మీ నర్సయ్య,పెగ్గర్ల రాములు,బొంగు చిన్న వెంకన్న,మర్రిపెల్లి రమేష్ గౌడ్,పంజాల రాజు గౌడ్,కవ్వాల బక్కన్న,పంజాల లింగన్న,బజగోని రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజలకోసం అహర్నిశలు కృషి చేశారని,ఆయన ఆలోచనలు నేటి తరానికి ప్రేరణ కావాలని సూచించారు.

**ఎడపల్లి:**సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను ఎడపల్లి మండల గౌడ సంఘం నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ. అసమానతల దోపిడి వ్యవస్థపై బరిసెలెత్తిన శ్రామిన బహుజన గెరిల్లా పోరాట యోధుడు సర్వాయి పాపన్న తెలంగాణ బహుజన స్వతంత్ర స్వాప్నికుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాగౌడ్, ఎల్లాగౌడ్, పుట్ట అశోక్, రమణ గౌడ్, దయానంద్, రవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.













